ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 28 -11-2024
జనరల్
1

### ఇజ్రాయెల్.. లెబనాన్ మధ్య కాల్పుల విరమణ...

# స్వాగతించిన భారత్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పడింది. గత కొద్ది రోజులుగా యుద్ధంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలతో అట్టుడికాయి. క్షిపణి, బాంబు దాడులతో రెండు దేశాలు దద్దరిల్లాయి. మొత్తానికి అమెరికా జోక్యంతో కాల్పులకు ఫుల్‌స్టాప్ పడింది. అటు అమెరికా.. ఇటు ఇజ్రాయెల్‌కు కూడా యుద్ధం ఆపేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ఇజ్రాయెల్ నిర్ణయాన్ని భారత్ స్వాగతించింది. కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భారత్ ప్రకటించింది.
ఇరు దేశాల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.
ఈ నిర్ణయం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గిస్తుందని పేర్కొంది. తాజా నిర్ణయంతో శాంతి నెలకొంటుందని.. పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని అభిప్రాయపడింది. ఇక ఇజ్రాయెల్‌లో భారతీయ పౌరులంతా క్షేమంగా ఉన్నారని.. వారితో భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోందని శనివారం విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.



తిరుమలలో తగ్గిన రద్దీ..టోకెన్లు ఉన్న భక్తులకు నేరుగా దర్శనం 2లో



ఫ్రాగ్ పిజ్జా నంట.. ఎగబడి తింటూ పండగ చేసుకుంటున్న చైనీస్..! 3లో



టైంకు రాని వరుడు.. మండపానికి కిరాయి పెళ్లికొడుకు..! అంత తొందర ఎందుకంటే.. 3లో



గౌతమ్ అదానిపై చర్చ జరగాలంటూ లోక్‌సభలో లొల్లి లొల్లి .. సభ ఇయ్యాల్టికి వాయిదా 3లో

### తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఖతం..

# మోదీ సంచలన ట్వీట్!



2

## తెలంగాణపై మోదీ

# మాస్టర్ ప్లాన్..



### ఆలోపే కొత్త అధ్యక్షుడి నియమాకం.. టార్గెట్ ఫిక్స్..!?



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎన్డీఏ సర్కార్ విజయం సాధించగా.. మిగతా రాష్ట్రాల్లో కూడా కాషాయ జెండా ఎగరేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు షురూ చేశారు. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి.. వచ్చే ఎన్నికల వరకు తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేందుకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో మార్గం సుగమం చేసుకోవాలని కమలనాథులు టార్గెట్ ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగనే.. బుధవారం తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. భేటీ అనంతరం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సమావేశానికి సంబంధించిన కీలక విషయాలను వెల్లడించారు.

2

### ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు..

# బీఆర్ఎస్ కీలక నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** గురుకుల పాఠశాలలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో ఓ విద్యార్థిని చనిపోవడం తల్లిదండ్రులను ఆందోటళనకు గురిచేస్తోంది. గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుండటంతో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి నిర్ణయం తీసుకుంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ బీఆర్ఎస్ ఏర్పాటు చేసింది. గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ, పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున ఈ అధ్యయన కమిటీని పార్టీ అధినేత కేసీఆర్ ఏర్పాటు చేశారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు,

మిగతా 2లో

# నేడు ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం...

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకాగాంధీ వయనాడ్ లోక్‌సభ బైపోల్‌లో ఘన విజయం సాధించారు. దాదాపు 4 లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. సోదరుడు రాహుల్ గాంధీ కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. తొలి ప్రయత్నంలోనే భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో రవీంద్ర వసంతరావు చవాన్ గెలిచారు. కేవలం 1,457 ఓట్ల తేడాతో గెలిచారు. గురువారం ప్రియాంక. వసంతరావు పార్లమెంట్‌లో ఎంపీలుగా ప్రమాణం చేయనున్నారు. దీంతో తొలిసారి ప్రియాంక పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి భారీ విజయంతో గెలుపొందారు. అయితే రాహుల్.. రాయ్‌బరేలీ స్థానాన్ని ఉంచుకుని.. వయనాడ్ స్థానాన్ని వదిలేశారు. దీంతో అక్కడ బైపోల్ అనివార్యమైంది. ఇక ఆ స్థానం నుంచి

మిగతా 2లో





# నేడే సీఎంగా హేమంత్ ప్రమాణస్వీకారం..హాజరుకానున్న ఇండియా కూటమి!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** జారండ్ ముఖ్య మంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక ఈ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీ, ఇండియా కూటమి నేతలను హేమంత్ ఆహ్వానించారు. కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సహా కూటమికి చెందిన నేతలు ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతారని తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్ షాను కూడా ఆహ్వానించారు. గవర్నర్ సంతోష్ కుమార్ గాంగ్వార్.. హేమంత్‌తో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. 2000 నవంబర్ 15న బీహార్ నుంచి జారండ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఎం పదవిని సోరెన్ చేపట్టడనుండటం ఇది నాలుగోసారి. కాగా... ఇటీవల జరిగిన

మిగతా 2లో



# బీజేపీ నుంచే మహారాష్ట్ర సీఎం..
# షిండే, పవార్ పార్టీలకు డిప్యూటీలు..

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, నవంబర్ 27:** మహారాష్ట్ర సీఎం పదవిపై ఏక్‌నాథ్ షిండే వెనక్కి తగ్గారు. ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ నిర్ణయమే ఫైనల్ అని ఆయన స్పష్టం చేశారు. ఎవరు సీఎం అయిన శివసైనికులు మద్దతు ఇస్తారని, తాను బాల్ థాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. మహారాష్ట్రకు కాబోయే సీఎం బీజేపీ నుంచే ఉంటారని తెలుస్తోంది. మహాయుతి కూటమిలోని ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలకు రెండు డిప్యూటీ సీఎం పదవులు దక్కుతాయని, ఈ మేరకు ఫార్ములా రెడీ అయినట్లు సోర్సెస్ చెబుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ మహాయుతి కూటమి 233 సీట్లను కైవసం చేసుకుంది. బీజేపీ 132 సీట్లతో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉంది. మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) దారుణంగా ఓడిపోయింది. అయితే,

మిగతా 2లో

## హైదరాబాద్‌లోని అన్ని చెరువులపై పర్యవేక్షణపై

# హైకోర్టు కీలక వ్యాఖ్యలు

2



## తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గితే కిరీటం పడిపోదు.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురక



2

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 28 -11-2024



# మాగనూరు ఘటన...హైకోర్టు ఆగ్రహం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్పీ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటనపై హైకోర్టు విచారణ చేపట్టింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ చాలా తీవ్రమైన అంశమని హైకోర్టు వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వారంలో కౌంటర్ వేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై మండిపడింది. మాగనూరు ఘటనలో పిల్లలు కుర్‌కురేలు తిని అస్వస్థతకు గురయ్యారని అడిషనల్ అడ్వొకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నామని అడిషనల్ అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. అధికారులపై ఏమి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.

మాగనూరు , కరీంనగర్ బురుగు పల్లి ఘటనలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఫుడ్ ఫాయిజన్ అయిన పాఠశాలల్లో శాంపుల్ సేకరించి ల్యాబ్‌కి పంపాలని న్యాయ స్థానం ఆదేశించింది. సోమవారం లోపు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనం వికటించి 50 మంది అస్వస్థతకు గురై వారం రోజులు కాక ముందే.. అదే పాఠశాలలో మళ్లీ 29 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

# తెలంగాణపై మోదీ మాస్టర్ ప్లాన్..

కేంద్ర పథకాలు సమగ్రంగా అమలు చేసేలా పని చేయాలని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ప్రధాని నరేంద్ర మోడీ దిశానిర్దేశం చేసినట్టుగా కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం వచ్చేలా ఇప్పటి నుంచే సమష్టిగా కృషి చేయాలని సూచించినట్టుగా చెప్పుకొచ్చారు.

ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సబ్ గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. సమస్యల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.

ఈ ఏడాదిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించింది ఏంటని ప్రశ్నించిన కిషన్ రెడ్డి.. బెదిరింపులు, తిట్లపురాణాలు, వ్యక్తిగత దాడులు, అక్రమ కేసులు, గాలిమాటలు తప్ప ఏమీ సాధించలేదంటూ దుమ్మెత్తిపోశారు.

తాను ఏదైనా సమస్యపై మాట్లాడితే కిషన్ రెడ్డి డీఎన్ఏ ఏంటని దారుణంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి.. తనది బీజేపీ డీఎన్ఏ అని, ఆయనలా 10 పార్టీలు తిరిగిన డీఎన్ఏ కాదంటూ కౌంటర్ ఇచ్చారు.

మూసీపై ఆందోళన చేస్తే గుజరాత్ గులాం అంటూ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు.. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 5 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు కిషన్ రెడ్డి తెలిపారు. నాలుగైదు నెలలుగా రెసిడెన్షియల్ స్కూళ్లలో అనేక సంఘటనలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దాడులు చేసేందుకు పెట్టే సమయాన్ని.. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని గాడిన పెట్టడంపై పెచ్చిస్తే బాగుంటుందని హితవు పలికారు.

తెలంగాణలో ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన బీజేపీకి ఏమాత్రం లేదని కిషన్ రెడ్డి తెలిపారు. వాళ్లే చీలిపోయి పడిపోతామంటే కట్టెలు పెట్టి ఆపాల్సిన అవసరం తమకు లేదంటూ చమత్కరించారు. తెలంగాణతో పాటు కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టే ఆలోచన తమకు లేదన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సకాలంలో సరైన నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు హైకోర్టు చెప్పినా సరే.. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. ఏడాది గడిచినా ఏమీ చేయలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.

మరోవైపు.. నవంబర్ నెలాఖరు వరకు అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపిన కిషన్ రెడ్డి.. డిసెంబర్ మొదటి వారంలో మండల కమిటీలు, ఆ జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అనంతరం జాతీయ అధ్యక్షుడిని నియమించనున్నట్టు వివరించారు. ఇప్పటికే షెడ్యూల్ కూడా డిసైడ్ అయిందని తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి జాతీయ అధ్యక్షుడితో పాటు తెలంగాణకు కూడా కొత్త రాష్ట్ర అధ్యక్షుడు వస్తారని చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఖతం.. మోదీ సంచలన ట్వీట్!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** తెలంగాణ బీజేపీ నేతలు బుధవారం ప్రధాని మోదీని ఢిల్లీని కలిసిన విషయం తెలిసిందే. అయితే.. ఈ భేటీపై మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. తెలంగాణ బీజేపీ శాసనసభ్యులతో, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఉనికి వేగంగా విస్తరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారన్నారు. అంతేకాక బీఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయంకరమైన జ్ఞాపకాలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంతో ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భాజపా తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుందన్నారు. బీజేపీ కార్యకర్తలు తమ అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారన్నారు.

# తిరుమలలో తగ్గిన రద్దీ.. టోకెన్లు ఉన్న భక్తులకు నేరుగా దర్శనం



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 27:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఆపదమొక్కులవాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన టోకెన్లు గల భక్తులకు నేరుగా దర్శనం అవుతుందని ఆలయ అధికారులు తెలిపారు.టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు. స్వామివారిని 64,525 మంది భక్తులు దర్శించుకోగా 19,880 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.53 ఆదాయం వచ్చిందన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు.. బీఆర్ఎస్ కీలక నిర్ణయం

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు వెళ్లి పరిశీలించనున్నారు. ఈ కమిటీ పార్టీకి తమ నివేదికను సమర్పిస్తుంది. ప్రవీణ్ కుమార్ కమిటీ ఇచ్చే నివేదికలోని అంశాలను సభలో లేవనెత్తాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.

# నేడే సీఎంగా హేమంత్ ప్రమాణస్వీకారం.. హాజరుకానున్న ఇండియా కూటమి!

అసెంబ్లీ ఎన్నికల్లో 81 స్థానాలకు గాను 56 స్థానాలను జేఎంఎం కూటమి గెలుచుకుంది. వరుసగా రెండోసారి అధికారాన్ని సొంతం చేసుకుంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ 24 స్థానాలు కైవసం చేసుకుంది. బర్హయిత్ నియోజకవర్గం నుంచి హేమంత్ సోరెన్ 39,491 ఓట్ల ఆధిత్యంతో బీజేపీ అభ్యర్థి గామ్లియెల్ హెంబ్రోమ్‌పై గెలుపొందారు. 43 స్థానాల్లో పోటీ చేసిన జేఎంఎం పార్టీ చరిత్రలోనే అత్యధికంగా 34 సీట్లు గెలుచుకుంది. కూటమి భాగస్వాములైన కాంగ్రెస్-16, ఆర్జేడీ- 4, సీపీఐ (ఎంఎల్)- 2 సీట్లు గెలుచుకున్నాయి. కొత్త ప్రభుత్వంలో ఆర్జేడీకి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది.

# బీజేపీ నుంచే మహారాష్ట్ర సీఎం.. షిండే, పవార్ పార్టీలకు డిప్యూటీలు..

ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు 40 మంది వరకు క్యాబినెట్‌లో మంత్రులుగా ఉండే అవకాశం ఉంది. ఇందులో సగం బీజేపీకి, మిగతావి రెండు భాగస్వామ్య పక్షాల మధ్య పంచుతారనే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, నేడు అమిత్ షాతో ఫడ్నవీస్, షిండే, అజిత్ పవార్ భేటీ కాబోతున్నారు. ఈ భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఎవరనేదానిపై స్పష్టత వస్తుందని తెలుస్తోంది.

# నేడు ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం...

ప్రియాంక రంగంలోకి ఘన విజయాన్ని అందుకున్నారు. ఇక వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ మూడో స్థానంలో నిలిచారు. ప్రియాంక గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం మాత్రమే నిర్వహించే వారు. పార్టీ గెలుపు కోసం ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలిసారి వయనాడ్ బైపోల్‌లో దిగి విజయం సాధించారు. ఇక గురువారం పార్లమెంట్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. పార్లమెంట్ మెంబర్‌గా ప్రియాంక ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# మంచినీటి పైప్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 27:** అంబర్ పేట నియోజకవర్గం నల్లకుంట డివిజన్ లో శంకర్ మఠం వద్ద దాదాపు రూ. 7 లక్షల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తోన్న మంచినీటి పైప్ లైన్ పనులను బుధవారం లోకల్ కార్పొరేటర్ వై.అమృత తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీటి పైప్ లైన్ల వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# 'లా అండ్ ఆర్డర్'కు విఘాతం కల్పిస్తే సహించను'.. ఏపీ సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 27:** రాష్ట్రంలో కూటమి నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. అయితే తాజాగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'లా అండ్ ఆర్డర్' సమస్య సృష్టించేలా అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తే ఏ మాత్రం సహించేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. కూటమిలో భాగస్వాములు గా ఉన్న పార్టీల నేతలు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో తాజాగా ఆర్టీపీపీ బూడిద తరలింపు వ్యవహారానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి , టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి పై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటన పై ఇద్దరు నేతలు వెనక్కి తగ్గకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఈ వివాదం పై సీఎం చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించొద్దని హితవు పలికారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కల్పిస్తే సహించను. ఈ ఘటనపై అధికారులు పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలి అని ఆయన ఆదేశించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం 2 వారాల గడువు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు లో బెయిల్ కోసం నిందితుడు మేకల తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై బుధవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ అంశంలో కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మరికొంత సమయం కోరింది. దీంతో కౌంటర్ దాఖలుకు రెండు వారాల గడువు ఇస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ ల ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. తదుపరి విచారణ డిసెంబర్ 18కి వాయిదా వేసింది.కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన తిరుపతన్నకు గత అక్టోబర్ ప్రారంభంలో బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రైమరీ ఎవిడెన్స్ ఉన్నాయని ఈ దశలో బెయిల్ ఇవ్వడం కుదరదంటూ పేర్కొంది. దీంతో ఆయన బెయిల్ కోసం తిరుపతన్న సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. దీనిపై గత నెల 24న విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ ఇవ్వకపోవడానికి గల కారణాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణ జరుపగా కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం గడువు కోరింది.

# హైదరాబాద్‌లోని అన్ని చెరువులపై పర్యవేక్షణపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** హైదరాబాద్‌లోని అన్ని చెరువులపై పర్యవేక్షణ తమదేనని తెలంగాణ హైకోర్టు తెలిపింది. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లను.. నిర్ధారించేవరకు పూర్తి పర్యవేక్షణ తీసుకుంటామని న్యాయస్థానం పేర్కొంది. డిసెంబర్ 30లోగా పూర్తి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

హెచ్ఎండీఏ పరిధిలో 3,532 చెరువులు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ అయ్యాయని సర్కారు తెలిపింది. 530 చెరువులకు తుది నోటిఫికేషన్లు పూర్తయ్యాయని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. నోటిఫికేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం 3 నెలల గడువు కోరింది. తెలంగాణ హైకోర్టు అందుకు నిరాకరించింది. తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా వేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గితే కిరీటం పడిపోదు.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురక

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి లగచర్లలో కూడా లెంపలేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వెంటనే లగచర్లలో అల్లుడి కోసం.. ఆదానీ కోసం.. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని కేటీఆర్ అన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ల ముందు ఉందని తెలిపారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని పేర్కొన్నారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని.. ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తం అవుతుందని కేటీఆర్ అన్నారు.

# చెల్లిపై యువకుడు కామెంట్.. కొట్టి చంపిన అన్నలు



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, నవంబర్ 27:** టీ తాగేందుకు వచ్చిన తమ సోదరి పై కామెంట్ చేశాడన్న కారణంతో ఓ వ్యక్తిని చపాతీ కర్రతో కొట్టి చంపిన సంఘటన కూకట్‌పల్లిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట రమణ అనే వ్యక్తి ఈ నెల 22వ తేదీ రాత్రి తన స్నేహితులతో కలిసి మద్యం సేవించి కూకట్‌పల్లి ఓ ఆఫీస్ వద్దకు టీ తాగేందుకు వచ్చారు. అదే సమయంలో శ్రీధర్, అజయ్, పవన్, సురేష్ లు తమ సోదరితో కలిసి టీ తాగేందుకు వచ్చారు. శ్రీధర్ సోదరి పై వెంకట రమణ కామెంట్ చెయ్యటంతో, ఆ నలుగురు వెంకట రమణ పై తీవ్ర స్థాయిలో దాడికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న ఓ టిఫిన్ సెంటర్ లోని చపాతీ కర్రతో రమణ తలపై కిరాతకంగా కొట్టారు. ఈ ఘటనలో వెంకట రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక సమాచారంతో ఘటన వద్దకు పోలీసులు చేరుకున్నారు. దాడికి పాల్పడిన నలుగురిని అదుపులో తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. పాలమూరు సభ ద్వారా రూ.3వేల కోట్ల రుణమాఫీ..!



**ఇయ్యాల్టి న్యూస్, షాద్ నగర్, నవంబర్ 27:** దేశంలో ఎక్కడా లేని విధంగా 18 వేల కోట్లు రైతుకు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. పాలమూరు సభ ద్వారా మరో రూ. 3 వేల కోట్లు ఇవ్వబోతున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడారు. షాద్ నగర్ మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారు. కొందుర్గు మండలానికి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఆర్ఆర్ఆర్(రీజినల్ రింగ్ రోడ్) వస్తే షాద్ నగర్ భూములు బంగారమే అని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. త్వరలో పాలమూరు జిల్లాల్లో జరిగే రైతు పండుగను పురస్కరించుకొని వివిధ కారణాల చేత రుణమాఫీ అందని రైతాంగానికి 3,000 కోట్ల రూపాయలను పంపిణీ చేయబోతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్‌లో 30న రైతు సభ నిర్వహించబోతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్‌లో మంత్రులంతా పని మంతులే.. కేటీఆర్‌కు భట్టి కౌంటర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 27:** వయనాడ్‌లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలిచారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియా ప్రతినిధులో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. మహారాష్ట్రలో ఈవీఎం టాంపరింగ్ గురించి నాకు తెలియదు.. అక్కడికి నేను వెళ్ళలేదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ పెంపులో సైంటిఫిక్‌గా రూపొందించాలని సుప్రీం చెప్పింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనేది త్వరలో చర్చిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు త్వరలో భూమి పూజలు ఉంటాయని కీలక ప్రకటన చేశారు. రైతుభరోసా కూడా త్వరలోనే ప్రారంభం కాబోతోందని అన్నారు. 12 రోజుల్లో 18 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదని అన్నారు. రేషన్ కార్డు లు ఇవ్వకుండ పదేళ్లు కాలక్షేపం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు తమపై ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. నాలుగేళ్లలో 4 విడుతలుగా లక్ష రుణమాఫీ చేస్తే.. వడ్డీ భారంగా మారిందని అన్నారు. ఉద్యోగుల జీతాలు, అప్పులకు వడ్డీలు కట్టడానికే రాష్ట్ర ఆదాయం సరిపోతుందని అన్నారు. ప్రజలను మతాల పేరిట విడగొట్టింది బీజేపీ అని విమర్శించారు. కుల గణన నివేదిక వచ్చాక చర్చ చేసి ఏది మంచో అది చేద్దామని చెప్పారు. కేటీఆర్ కొన్ని రోజులుగా ఏం మాట్లాడుతున్నారో.. ఎందుకు మాట్లాడుతున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 28 -11-2024



# ఫ్రాగ్ పిజ్జా నంట.. ఎగబడి తింటూ పండగ చేసుకుంటున్న చైనీస్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** చైనా ప్రజల ఆహారపు అలవాట్ల గురించి ఎంత చెప్పినా తక్కువే. పాకేవి, ఈదేవి, ఎగిరేవి అనే తేడా లేకుండా.. అంటే చేపలు, మేక, కోడి వంటి వాటినే కాదు కప్పలు, కీటకాల, పాములు, కుక్క , గాడిద ఇలా అన్ని రకాల జీవులను ఆహారంగా తింటారు. అందుకే చైనా ప్రజలను పంచప్రాణ అని పిలుస్తారు. వీరు తినే విచిత్రమైన ఆహారాలతో తరచుగా వార్తల్లో ఉంటారు. ఇప్పుడు ఇదే వార్త వైరల్ అవుతోంది. చైనా మార్కెట్లోకి కప్పతో తయారు చేసిన ఒక ప్రత్యేకమైన పిజ్జా ప్రవేశించింది. ఆహార ప్రియుల కోసం పిజ్జా హట్ ఈ కొత్త రకం పిజ్జాను పరిచయం చేసింది. ఈ పిజ్జా గురించి తెలిసిన తర్వాత చాలా మంది ఏమి జరుగుతుంది అంటూ ఆశ్చర్యపోతున్నారు.చైనాకు చెందిన పిజ్జా హట్ "గోబ్లిన్ పిజ్జా" పేరుతో కప్ప పిజ్జాను పరిచయం చేసింది. ఈ కొత్త చైనీస్ పిజ్జా వంటకం మొబైల్ గేమ్ డంజియన్స్ , ఫైటర్స్ ఆరిజిన్స్ బ్రాండ్‌ల మధ్య సహకారంలో భాగం. ఇది పిజ్జా ప్రియులను, పాప్ సంస్కృతి అభిమానులను ఒకేలా ఆకర్షించేలా లక్ష్యంగా పెట్టుకుంది.




నవంబర్ 18న లాంచ్ అయిన గోబ్లిన్ పిజ్జా చైనాలోని మూడు పిజ్జా హట్ అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంది. దీని ధర 169 యువాన్లు (సుమారు రూ. 2,000)...

## టైంకు రాని వరుడు..మండపానికి కిరాయి పెళ్లికొడుకు..! అంత తొందర ఎందుకంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** పెళ్లిళ్లలో బ్యాండ్, టెంట్లు, కుర్చీలు, వంటసామాగ్రి వంటివి అద్దెకు తీసుకోవటం తెలుసు.. ఇటీవలి కాలంలో డిజైనర్ లెహంగాలు, ఖరీదైన బట్టలు కూడా అద్దెకు లభిస్తున్నాయి. కానీ ఇప్పుడు వధూవరులు కూడా అద్దెకు అందుబాటులో ఉన్నారు. కళ్యాణ మండపంలో కలకలం సృష్టించిన అద్దె పెళ్లికొడుకు ఉదంతం వెలుగులోకి వచ్చింది. రూ.2000 కోసం ఓ వ్యక్తి పెళ్లికొడుకుగా మారి కల్యాణ మండపం వద్దకు చేరుకుని పట్టుబడ్డాడు. అసలు విషయం ఏంటో తెలుసుకుందాం?

ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో మంగళవారం జరిగిన సామూహిక వివాహాల వేడుకల సందర్భంగా కిరాయి పెళ్లి కొడుకు పట్టుబడటంతో ఇటు స్థానికులు, అటు అధికారుల్లోనూ కలకలం రేపింది. సామూహిక వివాహాల సందర్భంగా 300 జంటలు తమ పేర్లను నమోదు చేసుకోగా, అందులో 265 జంటలను వివాహానికి ఎంపిక చేశారు అధికారులు. వివాహానికి ముందు, ప్రొబేషన్ డిపార్ట్‌మెంట్ జంటలందరి సర్టిఫికెట్లు చెక్ చేశారు. వారు అర్హులా కాదా అని వివరాలు క్షుణంగా పరిశీలించిన తరువాత పెళ్లికి ఏర్పాట్లు చేశారు. మండపంపై వేద పండితులు సిద్ధంగా ఉన్నారు. బ్యాండ్‌మెన్‌లు, షెహనాయ్‌లతో వివాహ వేడుకను ప్రారంభించారు. అయితే, పెళ్లి తంతూ ప్రారంభించే క్రమంలోనే అద్దె వరుడి అసలు రూపం బయటపడింది.

సప్తపది సమయంలోనే వరుడి ప్రవర్తపై అనుమానం వచ్చిన అధికారులు అతన్ని ఆరా తీయగా అసలు విషయం తెలిసింది. వరుడిని పక్కకు తీసుకెళ్లి అతని ఆధార్ కార్డును చెక్ చేయగా, అది నకిలీ అని తేలింది. రెండు వేల రూపాయల కోసం అతడు కిరాయి పెళ్లి కొడుకుగా వచ్చినట్టుగా అంగీకరించాడు. దీంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నకిలీ వరుడిని మంటపం నుంచి తరిమేశారు. అయితే, ఈ విషయమై జిల్లా ప్రొబేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. సామూహిక వివాహానికి దరఖాస్తు చేసుకున్న వ్యక్తి పెళ్లికి రాలేదని, అతడి స్థానంలో మరో వ్యక్తి వచ్చారని చెప్పారు. 2000కి కిరాయి వరుడిలా నటిస్తూ మండపానికి వచ్చినట్లుగా తెలిసిందని చెప్పారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సీరియల్ కిల్లర్..

## 35 ట్రైన్లలో అత్యాచారాలు



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, నవంబర్ 27:** ఓ సైకో ట్రైన్స్ లో ప్రయాణిస్తూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వరుస హత్యలకు పాల్పడుతున్నాడు. ఇతడు తెలివిగా రైళ్లలోని లాస్ట్ భోగీలో ఉండే వికలాంగ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కి ప్రయాణికులపై అత్యాచారం, హత్యలు, దోపిడి చేయడానికి అలవాటు పడ్డాడు. కేవలం 35 రోజుల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో తిరుగుతూ.. ఐదు రాష్ట్రాల్లో ఐదు మర్డర్లు చేశాడు. గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు సోమవారం (నవంబర్ 26) ఎట్టకేలకు ఈ సీరియస్ కిల్లర్ ను పట్టుకున్నారు. వల్సాద్ ఎస్పీ డాక్టర్ కరణ్‌రాజ్ సింగ్ వాఘేలాను నిందితుడి యొక్క వివరాలను తెలిపాడు.ఈ సీరియల్ కిల్లర్ పేరు భోలో కరమ్‌వీర్ జాట్.. హర్యానాకు చెందిన వ్యక్తి.. గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌ల్లో అనేక నేరాలకు పాల్పడ్డాడు. ఇటీవల రైల్వేలో సీరియల్ కిల్లర్‌గా మారిపోయాడు. పోలీసుల విచారణలో ఇతగాడి నేరాల చిట్టా మొత్తం బయటకు వచ్చింది. ఆదివారం ఉదయం సికింద్రాబాద్‌లోని ఓ రైలులోని వికలాంగుల పెట్టెలో మహిళ మృతదేహం తీవ్ర కలకలం రేపింది. దీంతో సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులకు వల్సాద్ పోలీసులు సమాచారం అందజేయగా.. ఈ హత్య తానే చేసినట్లు కరమ్‌వీర్ ఒప్పుకున్నాడు. దీంతో నగర పోలీసులు పీటీ వారెంట్‌పై కరమ్‌వీర్‌ను హైదరాబాద్‌కి తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నారు.


## లాభాల్లో ముగిసిన మార్కెట్లు... భారీగా లాభపడ్డ అదానీ పోర్ట్స్




**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్-హిజ్బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మార్కెట్లకు కలిసొచ్చింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 230 పాయింట్లు లాభపడి 80,234కి చేరుకుంది. నిఫ్టీ 80 పాయింట్లు పెరిగి 24,274 వద్ద స్థిరపడింది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:అదానీ పోర్ట్స్ (6.29%), ఎన్టీపీసీ (2.09%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (1.43%), బజాజ్ ఫైనాన్స్ (1.28%), మారుతి (1.24%).టాప్ లూజర్స్:టైటాన్ (-0.77%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.73%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-0.61%), సన్ ఫార్మా (-0.59%), ఏషియన్ పెయింట్స్ (-0.58%).

# ఇస్రో శుక్రయాన్‌కు... కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, ఆల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి



నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది.ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

## గౌతమ్ అదానిపై చర్చ జరగాలంటూ

# లోక్‌సభలో లొల్లి లొల్లి .. సభ ఇయ్యాల్టికి వాయిదా

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం మూడో రోజు జరిగాయి. తొలిరోజు సంభాల్ హింసాత్మక ఘటనపై, భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై చర్చించేందుకు ప్రతిపక్షాలు వాయిదా తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. విపక్షాల ఆందోళనతో సభా కార్యక్రమాలు కొనసాగలేదు. రెండవ రోజు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, పార్లమెంటులోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఇక బుధవారం మూడో రోజు బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. బుధవారం ఎజెండాలో రైల్వేస్ (సవరణ) బిల్లు 2024ను చర్చ, ఆమోదం కోసం సమర్పించడం ఉంది. వీటితోపాటు ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లు ఆమోదం కోసం రాజ్యసభలో ప్రవేశపెట్టబడుతుంది. చమురు రంగం (నియంత్రణ %ం% అభివృద్ధి) సవరణ బిల్లు 2024 కూడా నేడు ఎగువ సభలో



చర్చకు రానుంది.ఈ నేపథ్యంలో లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి గందరగోళం సృష్టించారు. అదానీ అంశంపై చర్చించాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు నినాదాలు చేసారు. దాంతో స్పీకర్ ఓం బిర్లా సభను నిర్వహించడానికి అనుమతించాలని విపక్ష ఎంపీలకు విజ్ఞప్తి చేసారు. అయినా కానీ లోక్‌సభలో విపక్షాల గందరగోళం కారణంగా సభా కార్యక్రమాలు కొనసాగలేదు. ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమైన వెంటనే, యూపీలోని మీరట్‌కు చెందిన బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ %ఋ% ప్లాట్‌ఫారమ్ ద్వారా అసభ్యకర కంటెంట్‌ను లేవనెత్తుతూ ఒక ప్రశ్న అడిగారు. ఇంతలో విపక్ష సభ్యులు వెల్‌లోకి దిగి రచ్చ సృష్టించారు. అదానీని మోడీ కాపాడుతున్నాడంటూ విపక్షాల ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో రెండు సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దింతో లోక్‌సభ అలా ప్రారంభమై.. ఇలా వాయిదా పడినట్లయింది.

## ఇస్కాన్‌ను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్.. హిందువుల నిరసన


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా ఎయిర్ పోర్టులో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో అక్కడి హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం నెలకొంది. ఇస్కాన్ ను పూర్తిగా నిషేధించాలంటూ బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖ లైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇస్కాన్ సంస్థ కార్యకలా పాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఢాకా ప్రభుత్వ వర్గాలు చెప్పు కొచ్చాయి. దేశంలోని శాంతిభద్రతల పరిస్థితిని గురువారం ఉదయంలోగా నివేదించాలని అటార్నీ జనరల్‌ను హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా, అక్కడి పరిస్థితులు క్షీణించకుండా చూడాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని న్యాయస్థానం కోరింది. కాగా, ఇస్కాన్‌కు



చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో బంగ్లాదేశ్ లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద కామెంట్స్ చేయడంతో.. ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు హిందూ సంఘాలు తీవ్ర ఆందోళనకు దిగాయి. అయితే, బంగ్లాదేశ్‌లో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూపులు పెద్ద ఎత్తున దాడులకు పాల్పడుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మైనార్టీలపై దాడులు చేయడం సరికావని.. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని అక్కడి అధికారులను ఇండియన్ గవర్నమెంట్ కోరింది.

## డీజే పాట కోసం పెళ్లి మండపంలో లొల్లి...ఏకంగా పెళ్లే క్యాన్సల్ చేసుకున్న వధువు..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఓ విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పెళ్లి సమయంలో డీజే ప్లే చేస్తున్న పాట విషయంలో పెళ్లికి వచ్చిన అతిథులు, వరుడికి సంబంధించిన చుట్టాలు పరస్పరం గొడవపడ్డారు. పెళ్లికి వచ్చిన అతిథులు డీజేలో ఓ పాట ప్లే చేయమని డిమాండ్ చేశారు. అయితే డీజేలో ఆ పాట ప్లే చేయకపోవడంతో పెళ్లికి వచ్చిన అతిథులు రచ్చ చేయడం మొదలుపెట్టారు. అంతేకాదు పెళ్లి కూతురు తరపు చుట్టాలు.. మహిళలతో తీవ్ర స్థాయిలో గొడవ పడ్డారు. ఈ విషయం వధువు దృష్టికి చేరుకుంది. దీంతో వధువు పెళ్లికి స్వస్తి చెప్పింది. పెళ్లి ఊరేగింపును వెనక్కి తీసుకెళ్లమని వరుడిని కోరింది. అయితే వధువు నిర్ణయం మార్చేందుకు ఇరు కుటుంబ సభ్యులు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించారు. అయినా ఆమె తన నిర్ణయంపై గట్టిగా నిలబడింది. ఆమె పెళ్లిని సున్నితంగా నిరాకరించింది. ఈ ఘటన నిగోహాలోని భద్ది ఖేడా గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..



నవంబరు 25న రాయ్‌బరేలీలోని బచ్రావానా ఇచౌలీ గ్రామం నుంచి వరుడు , అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఊరేగింపుగా భద్ది ఖేడా గ్రామంలోని వధువు ఇంటికి చేరుకున్నారు. వధువు తరపు బంధువులు వరుడు రాక కోసం వేచి ఉన్నారు. పెళ్లి ఊరేగింపు రాగానే వధువు తరపు వారు ఘనంగా స్వాగతం పలికారు. గడప దగ్గర పూజను నిర్వహించి వరుడు గడప దాటే సమయంలో డీజే పాటను ప్లే చేసే విషయంలో వివాదం నెలకొంది. అయితే కొంత సమయం తర్వాత ఈ గొడవ సద్దుమణిగింది. అయితే ఈ గొడవ విషయం వధువుకి తెలిసింది.. అది కూడా ఓ పాట కోసం వరుడి తరపు వారు రచ్చ రచ్చ చేశారని తెలియడంతో వధువు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెళ్లికి నిరాకరించింది. పెళ్లికూతురు తాను పెళ్లి చేసుకోను అని చెప్పడంతో పెళ్లి మండపంలో ఉన్నవారు అవాక్కయ్యారు. వరుడు ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నించాడు. అయినా ఆమె ఒప్పుకోలేదు. పెద్దలు కూడా ఇంత చిన్న విషయానికి వివాహాన్ని రద్దు చేసుకోవడం ఎందుకు అంటూ వధువుకు నచ్చ చెప్పడానికి చూశారు. అయితే వధువు ఎవరి మాట వినలేదు. చిన్న చిన్న విషయాలకే గొడవలు పడే అలాంటి ఇంటికి తాను వెళ్లను అని చెప్పింది. దీంతో చేసేది ఏమీ లేక వరుడు .. తమ బంధువులతో కలిసి తిరిగి వెళ్ళిపోయాడు.

## వీడి కక్కుర్తి పాడుగాను...పెళ్లి మండపంలోనే పాడుపని..ఇద్దరు యువతులతో అడ్డంగా దొరికిపోయిన వరుడు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 27:** పెళ్లి మండపంలో వరుడు చేసిన పని.. పెద్ద దుమారం రేపింది. దీంతో పెళ్లి ఆపేసి.. వధూవరుల కుటుంబాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. మరికొన్ని గంటల్లో పెళ్లి పెట్టుకుని.. ఆ వరుడు ఓ రూంలో ఇద్దరు మహిళా ఫ్రెండ్స్‌తో కలిసి మందు కొట్టడం, సిగరెట్ తాగుతూ అడ్డంగా దొరికిపోయాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య పెళ్లి మండపంలో తీవ్రంగా ఘర్షణ పడ్డారు. చివరికి పోలీసులకు కూడా ఫిర్యాదు చేసేవరకు వెళ్లింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.మరికాసేపట్లో పెళ్లి జరుగుతుందనగా.. పెళ్లి కొడుకు చేసిన పనికి.. ఆ పెళ్లి పెటాకులు అయిపోయింది. పెళ్లి చేసుకునేందుకు ఫంక్షన్ హాల్‌కు వచ్చిన ఆ వరుడు.. తన రూంలో ఇద్దరు యువతులతో మద్యం, సిగరెట్ తాగుతూ.. పెళ్లి కుమార్తె సోదరుడికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వెంటేనే పెళ్లి కొడుకు చేస్తున్న నిర్వాకాన్ని.. కుటుంబ సభ్యులకు చెప్పాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెళ్లి కూతురు.. ఆ పెళ్లిని రద్దు చేసుకుంది. ఈ క్రమంలోనే రెండు కుటుంబాల మధ్య చెలరేగిన పంచాయతీ కాస్తా.. పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం తీవ్ర సంచలనంగా మారింది.కాన్పూర్‌లోని దామోదర్ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు అయింది.



బర్రా వరల్డ్ బ్యాంక్ ప్రాంతానికి చెందిన హిమన్షు అనే ఆర్కెస్ట్రా వర్కర్‌కు పెళ్లి కుదిరింది. దామోదర్ నగర్‌కు చెందిన ఓ యువతితో పెళ్లి కుదిర్చారు. నవంబర్ 24వ తేదీన(ఆదివారం) రాత్రి దామోదర్ నగర్‌లోని పెళ్లి మండపానికి హిమన్షు కుటుంబ సభ్యులు చేరుకున్నారు. పెళ్లి పనుల్లో భాగంగా వధూవరులు దండలు కూడా మార్చుకున్నారు. ఈ క్రమంలోనే బట్టలు మార్చుకునేందుకు వరుడు.. తన రూంకు వెళ్లాడు. ఈ క్రమంలోనే కొద్దిసేపటి తర్వాత.. వధువు సోదరుడు ఆ రూంకు వెళ్లాడు. అక్కడ జరిగే ఘటన చూసి అతడు షాక్ అయ్యాడు. ఆ రూంలో వరుడు.. అతని ఇద్దరు మహిళా స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తూ.. సిగరెట్ తాగుతూ కనిపించాడు. దీంతో ఆ విషయం మొత్తాన్ని ఆ వధువు సోదరుడు బయటికి వెళ్లి.. తన కుటుంబ సభ్యులకు చెప్పాడు. వెంటనే వాళ్లంతా వచ్చి గొడవ పెట్టుకున్నారు. ఆ తర్వాత మధ్యవర్తిత్వం చేసి.. పెళ్లి జరిపించేలా కుటుంబ సభ్యులు చర్చలు జరిపారు. ఇక పెళ్లి కూతురు అయితే తనకు ఈ పెళ్లి వద్దని తెగేసి చెప్పింది. ఈ క్రమంలోనే వారిద్దరి మధ్య ఘర్షణ మరింత ముదిరింది. దీంతో రెండు వర్గాలు కలిసి.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 28 -11-2024



# 15 ఏండ్లుగా ప్రేమ అంటూ..
# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేశ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్ తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు.సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది.







వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

# పైన బటన్ విప్పేసి...
# సెక్సీగా దేవయాని శర్మ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** సైతాన్, సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ పాపులర్ అయిన నార్త్ ఇండియన్ దేవియాని శర్మ తెలుగు ప్రేక్షకుల'కు బాగానే గుర్తిండిపోయింది. ఎప్పటికప్పుడు తన అప్‌డేట్‌లు ను నెట్టింట షేర్ చేస్తూ యాక్టివ్ గా ఉండే దేవియాని తాజాగా ఇన్‌స్టాలో షర్ట్ బటన్ విప్పేసి సెక్సీగా ఎలివేట్ అయ్యేలా దిగిన అదిరిపోయే ఫోటోలను షేర్ చేసింది. దేవియాని షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# ఐదేళ్లు 'పుష్ప' సెట్‌లోనే గడిచిపోయాయి:
# రష్మిక మందన్న భావోద్వేగం







ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:'పుష్ప' సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న రష్మిక మందన్న ఇన్స్టాగ్రామ్ లో భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టింది. "ఈ నెల 24వ తేదీన రోజు మొత్తం షూటింగ్ చేసుకుని చెన్నైలో ఈవెంట్ కు హాజరయ్యాం. అదే రోజు రాత్రి హైదరాబాద్ కు చేరుకున్నాం. ఇంటికి వెళ్లి 4 నుంచి 5 గంటలు పడుకున్నా. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచి పుష్ప చిత్రంలో నా చివరి రోజు షూటింగ్ కు వెళ్లాను. ఆరోజు ఒక అద్భుతమైన సాంగ్ షూట్ చేశారు. ఈ పాటకు సంబంధించిన వివరాలు మీకు త్వరలోనే తెలుస్తాయి. చివరి రోజంతా షూటింగ్ జరిగింది.పుష్ప సినిమాకు సంబంధించి నాకు అదే చివరి రోజు అని తెలిసినప్పటికీ... నాకు అలా అనిపించలేదు. ఎందుకనేది ఎలా చెప్పాలో తెలియడం లేదు. నా ఏడెనిమిదేళ్ల కెరీర్లో గత 5 ఏళ్లు దాదాపు ఈ సినిమా సెట్ లోనే గడిచిపోయాయి. ఇంకా పని మిగిలే ఉంది. పార్ట్-3 కూడా ఉంది. ఏదో అర్థం కాని దుఃఖం. అన్ని భావోద్వేగాలు కలిసి వచ్చాయి. ఎంతో అలసిపోయాను. ఇదే సమయంలో ఎంతో గర్వంగా కూడా ఉంది. గొప్ప వ్యక్తులతో కలిసి పని చేయడం, మనకు తెలియకుండానే వారితో అనుబంధం ఏర్పడటం క్రేజీగా ఉంది.అల్లు అర్జున్, సుకుమార్ తో పాటు మొత్తం టీమ్ తో ఎమోషనల్ అటాచ్ మెంట్ ఏర్పడింది. పుష్ప సెట్ నాకు హోమ్ గ్రౌండ్ అయింది. 2024 నవంబర్ 25వ తేదీ నాకు ఎంతో కష్టమైన రోజు. అయితే అది విలువైన రోజుగా ఉంటుందని ఆశిస్తున్నా" అని రష్మిక భావోద్వేగానికి గురయింది.

## సాంప్రదాయ దుస్తులైనా.. ఎద అందాల ఎర వేస్తూ
# సానియా ప్రసాద్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** ప్రముఖ మోడల్, నటి సానియా ప్రసాద్ సాంప్రదాయ దుస్తులు ధరించి ఎద అందాలను ఎరగా వేస్తూ తాజాగా సెక్సీ పిక్స్ ఇన్ స్టాలో షేర్ చేసింది. ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి.

# రాంగోపాల్‌వర్మపై తెలుగు రాష్ట్రాల్లో 9 కేసులు నమోదు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పై కేసులు నమోదవ్వడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. వ్యూహం సినిమా ప్రమోషన్స్ చేసేటపుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కలకలం రేపింది. ఒంగోలులో ఆయనపై కేసు నమోదవ్వగా.. ఇటీవలే ఒంగోలు పోలీసులు ఆర్జీవీ ఇంటికెళ్లి నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరు కాకపోవడంతో.. అరెస్ట్ చేసేందుకు ఇంటికి వెళ్లారన్న వార్తలు కూడా వచ్చాయి. ఆర్జీవీ విచారణకు సహకరించకపోతే.. తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు సైతం హెచ్చరించారు. తాజాగా మళ్లీ ఆర్జీవీ అజ్ఞాతంలో ఉన్నవారన్న వార్తలు వినిపిస్తున్నాయి. రెండ్రోజులుగా ఆయన హైదరాబాద్ లో లేకపోవడంతో.. 6 పోలీస్ బృందాలు ఆచూకీ కోసం గాలిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 9 కేసులు నమోదయ్యాయి. ఆర్జీవీ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలిస్తున్నారు. కాగా.. నిన్న రాత్రి ఆర్జీవీ.. తానెవ్వరికీ భయపడి దాక్కోలేదంటూ ఓ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే.

# బ్లాక్ అవుట్ ఫిట్‌లో రకుల్.. అందాలకు
# పోరగాళ్లు ఫిదా..!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ గ్లామర్ ఫోటోలు షేర్ చేసే రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా ఎరొకసారి బ్లాక్ అవుట్ ఫిట్ లో కనిపించి, సందడి చేసింది. తాజాగా రకుల్ తన అందాలతో గిలిగింతలు పెడుతోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 27:** బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ లండన్ ఫ్యాషన్ వీక్‌లో పాల్గొంది. దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది.

# లండన్ ఫ్యాషన్ వీక్‌లో మౌనీ రాయ్.. స్విమ్ సూట్‌లో
# హాట్‌గా..



PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com